తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
26 ఆగష్టు 2026
పేజీలు : 8






## ఆర్టీసీకి కలెక్షన్ ఫుల్ ప్రయాణికులకు వసతులు నిల్

### ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

**భిక్కనూరు ఆగస్టు 25 జనంసాక్షి:**
భిక్కనూరు మండల కేంద్రంలో ఆర్టిసి బస్టాండ్ లో ప్రయాణికులకు కావలసిన వసతులు టాయిలెట్స్, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో ప్రయాణికులు మహిళలు వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు, ప్రతిరోజు భిక్కనూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో ప్రయాణించే బస్టాండులో కనీస సౌకర్యాలు లేకుండా ఉండడం పట్ల ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, ఆర్టీసీ సంస్థకి ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రయాణికులకు కావలసిన వసతులపై లేదు, ఈ విషయంపై పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు,అధికారుల తీరు చూస్తుంటే మాటలకే పరిమితం కావడంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, ప్రయాణికులకు కావలసిన వసతులను



ఏర్పాటు చేయుటకు అధికారులు తక్షణమే స్పందించి మరుగుదొడ్లు మరమ్మత్తులు చేపట్టి, పరిశుభ్రతతో పాటు నిరంతర నీటి సౌకర్యం కల్పించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని స్థానికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట (జనంసాక్షి):**
వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.వన మహోత్సవంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు.వనమహోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లాలో 2 లక్షల మొక్కలు నాటే బృహత్తర మెగా ప్లాంటేషన్ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.ఈ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతుందని వివరించారు.అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీనిని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని చెప్పారు.నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యూఓ నరసింహారావు, ఎస్సీ సంక్షేమ అధికారి లత, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు!

- ○బందర్ దొడ్డి.. తాగునీటి ట్యాంక్ స్థలానికీ ఎసరు
- ○గతంలోనే ఎంపీడీవోకు ఫిర్యాదులు.. అయినా చర్యలు శూన్యం
- ○రాజకీయ ఒత్తిళ్లతోనే విచారణకు బ్రేక్?
- ○మండల స్థాయి ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం అయ్యేనా?

**మర్రిగూడ, ఆగస్టు 25 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కుదాబక్షపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల సామూహిక అవసరాల కోసం దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న బందర్ దొడ్డి స్థలంతో పాటు తాగునీటి కృష్ణ వాటర్ ఓవర్‌హెడ్ ట్యాంక్ స్థలం కబ్జాకు గురవుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణపై గతంలోనే మర్రిగూడ ఎంపీడీవో మునయ్యకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.
గ్రామస్తుల ఆరోపణల ప్రకారం.. మాతంగి నవీన్ తండ్రి నర్సింహ, కుటుంబ సభ్యులు ఎలాంటి చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ అనుమతులు, హక్కు పత్రాలు లేకుండానే సదరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని వారు పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.





**బందర్ దొడ్డి భూమి ఆక్రమణకు గురైతే..**
పంటలను నాశనం చేసే పశువులను బంధించేందుకు గతంలో వినియోగించిన బందర్ దొడ్డి స్థలం ఆక్రమణకు గురైతే గ్రామ ప్రజలకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు సంబంధించిన స్థలంలో ఆక్రమణలు కొనసాగితే భవిష్యత్తులో తాగునీటి మౌలిక వసతులపై **వార్తా లోపలి పేజీలో**




## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాడు వన మహోత్సవం లో భాగంగా మిర్యాలగూడ డివిజన్ అటవీ శాఖ మరియు మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం లో భాగంగా పట్టణం లోని ఇందిరమ్మ కాలనీ లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ఆర్డివో రమణారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున ముక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చు అన్నారు అటవీ శాఖ మరియు మున్సిపల్ వారు చేపట్టే ఈ కార్యక్రమాలకు ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని నాట్ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ముసిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి,స్థానిక కౌన్సిలర్ హడావాత్ అశోక్ నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్రకుమార్, మోహిద్,అటవీ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. **వార్తా లోపలి పేజీలో**



# హుజూర్‌నగర్‌లో ఘనంగా వనమహోత్సవం

**○ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలి**

**○-మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**హుజూర్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలని మునిసిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు కోరారు. మంగళవారం హుజూర్ నగర్ లోని ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు లు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రగతి పనులు సాధిస్తామని తెలిపారు. ప్రతి వీధిలో ప్రతి కుటుంబం విధిగా మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కలు నాటితేనే ప్రజలకు మునగడ ఉంటుందని అన్నారు. కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 1,50,000 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సతీష్, ఏఈ వినోద్, కౌన్సిలర్లు మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, ఐదో వార్డ్ కౌన్సిలర్ యారగని సుష్మమురళి, ఏడవ వార్డు కౌన్సిలర్ వల్లెపు నాగరాజు, ఎనిమిదో వార్డు కౌన్సిల్ కోలా ఉదయభానుఉపేందర్, 9 వ వార్డు కౌన్సిలర్ బోల్లెద్దు ధనమ్మజైల్, 11వ వార్డ్ కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ చిన్నపంగు సావిత్రిప్రవీణ్, 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుబాటి కవితబాబురావు, 15వ వార్డ్ కౌన్సిలర్ నల్గొండ చంటిసుజాత, 16 వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల భద్రమ్మ రమేష్, 17వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ అమర్ సంధ్య, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్, 26వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ లలితశ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మండలం లో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం

**ఆత్మకూర్ (ఎం) ఆగస్టు (25) జనంసాక్షి**

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు గ్రామాలను హరిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్, రాయిపల్లి, సర్వేపల్లి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ రాములు నాయక్, గ్రామాల సర్పంచ్‌లు శ్రీమతి బీసు ధనలక్ష్మి, రాయిపల్లి అంజయ్య , సర్వేపల్లి ఉపసర్పంచ్ శ్రీ వెంకటేష్, ఒఖూ, ౧ంబ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కూలీలు పాల్గొని మొక్కలు నాటారు.

## సన్న వరి రైతులకు రూ.500 బోనస్

**సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**



**చింతపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)**

సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి వానాకాలం 2026-27 సీజన్‌కు సన్న వరి సాగు చేస్తున్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ పొందేందుకు సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి సూచించారు.ప్రభుత్వం గుర్తించిన 7 సన్న రకాలలో సాగు చేసిన రైతులు ఆధార్, పట్టాదార్ పాస్‌బుక్, విత్తనాల బిల్లుతో డీలర్ ద్వారా నమోదు చేసుకోవాలి. సొంత విత్తనాలు లేదా ఇతర వనరుల నుంచి విత్తనాలు పొందిన రైతులు రైతు ధ్రువీకరణ పత్రంతో ఏఈఓను సంప్రదించాలి.అర్హులైన రైతులు గడువులోగా నమోదు చేసుకుని బోనస్ సదుపాయాన్ని పొందాలని అధికారులు కోరారు.



## సూర్యాపేటకి బుల్లెట్ ట్రైన్ రాకుండా అడ్డుకునేది రాష్ట్ర ప్రభుత్వమే

**సర్పంచ్ మల్లెపాక సాయిబాబు**

**తుంగతుర్తి ఆగస్టు 25 (జనంసాక్షి)**

సూర్యాపేటకి బుల్లెట్ ట్రైన్ రాకుండా అడ్డుకున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని గ్రామ సర్పంచ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయిబాబు అన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రానికి మూడు బుల్లెట్ ట్రైన్ కేటాయించి తెలంగాణని వాణిజ్యపరంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోటి కేంద్రం ఆలోచించిందని రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై మొదటి రెండవ అలైన్మెంట్లను పక్కనపెట్టి ప్రభుత్వం కేబినెట్లో తీర్మానం చేసి మూడవ అలైన్మెంట్ ను సిద్ధం చేసిందని అన్నారు, కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా మూడవ అలైన్మెంట్ అంగీకరించలేదని అన్నారు మొదటి అలైన్మెంట్ ప్రకారం హైవే నెంబర్ 65 కి అనుబంధంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి బుల్లెట్ ట్రైన్ వచ్చే విధంగా సంకినేని నాయకత్వంలో కేంద్ర పెద్దలని విజ్ఞప్తి చేసి బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు సాధించేంతవరకు అన్ని వర్గాలు ప్రజలు ప్రజా సంఘాలు వివిధ పార్టీలు సహకరించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ ఆమోదించిన మూడవ అలైన్మెంట్ రద్దుచేసి మొదటి అలైన్మెంట్ ప్రకారం సూర్యాపేట నుండి బుల్లెట్ ట్రైన్ వెళ్లే విధంగా అందరూ కలిసి ఉద్యమించాలని కోరారు జిల్లా కేంద్ర అభివృద్ధికి తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి రవాణా వ్యాపార అభివృద్ధి కూడా సూర్యాపేట నుండి బుల్లెట్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సూర్యాపేట జిల్లా అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు సీనియర్ నాయకులు ఉప్పుల లింగయ్య కొండ రవి, ఉప్పుల వెంకన్న, పోడేటి సాయి కృష్ణ, లింగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు!

ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**ఫిర్యాదులు బుట్టదాఖలేనా?**

ప్రభుత్వ స్థలాల కబ్జాపై గతంలోనే ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా క్షేత్రస్థాయిలో విచారణ జరగకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోవడానికి రాజకీయ ఒత్తిళ్లే కారణమా? అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ఆస్తులు అన్యాక్రాంతం కావడానికి అధికార యంత్రాంగం కూడా పరోక్షంగా కారణమవుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్, డీపీవోకు ఫిర్యాదు**

తాజాగా మండల స్థాయిలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఎంపీడీవోకు గ్రామస్తులు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదు ప్రతులను జిల్లా కలెక్టర్, డీపీవోలకు కూడా పంపినట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా స్థలాలను పరిశీలించి, హద్దులు నిర్ధారించి, ఆక్రమణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాత విచారణ చేపట్టి ప్రభుత్వ ఆస్తులను కాపాడుతారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## బుల్లెట్ ట్రైన్ సాధన సమితికి మండల ఆర్య వైశ్య సంఘం మద్దతు



**తుంగతుర్తి ఆగస్టు 25 (జనం సాక్షి)**

బుల్లెట్ ట్రైన్ సాధన సమితికి తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద పూర్తి మద్దతు ఇస్తూ సంఘీభావాన్ని తెలిపారు , సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ టు విజయవాడ బుల్లెట్ ట్రేన్ అలైన్మెంట్ మార్చొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య ,ఈగ నాగన్న. బండారు రామచేంద్రయ్య. ఓరుగంటి శ్రీనివాస్. గుండా శ్రీనివాస్. తల్లాడ శ్రీనివాస్. మాశెట్టి వెంకన్న. తల్లాడ శ్రీనివాస్. తాళ్ల పల్లి సోమన్న కాసం రమేష్. తల్లాడ కేదారి. తల్లాడ బిక్షం, గుమ్మడవెల్లి శ్రీనివాస,తల్లాడ నారాయణ. తల్లాడ శ్రీహరి.తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువులు, ఐపీఎంపై రైతులకు అవగాహన

**మాడ్గులపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి ):**

మండల పరిధిలోని కోయలపాడు , గుర్రప్పగూడెం గ్రామాల్లో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగం, సమీకృత తెగుళ్ల నిర్వహణ (ఐపీఎం)పై మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎం. శివరాం కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా ద్రవ రూపంలో ఉండే నానో యూరియా, నానో డీఏపీలను పిచికారీ చేయడం వల్ల మొక్కలకు పోషకాలు సమర్థవంతంగా అందుతా యన్నారు. పంట ఎదుగుదల, పూత పిందె దశల్లో ఆకులపై ఇరువైపులా తడిసేలా పిచికారీ చేయాలని సూచించారు వీటి వల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా రవాణా, నిల్వ సౌలభ్యం లభిస్తుం దని తెలిపారు.అనంతరం ఏఈఓ నితిన్ మాట్లాడుతూ పంట రక్షణకు కేవలం రసాయన పురుగుమందులపైనే ఆధారపడకుండా జీవ, యాంత్రిక పద్ధతులను సమన్వయం చేసుకోవాలని కోరారు ఐపీఎం పద్ధతుల ద్వారా సాగు ఖర్చులు తగ్గి పర్యావరణ పరిరక్షణ తో పాటు మిత్ర పురుగులు సంరక్షించబడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పందిరి మారయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మాడుగులపల్లి (ఆగస్టు 25)( జనంసాక్షి ):**

నల్గొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మాడుగులపల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వేడుకలను ఘనంగా నిర్వహించారు ?మాడుగులపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా, నాయకులు ముందుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కంచర్ల భూపాల్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నారు అనంతరం మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు ?ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు ఆయన నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో పురోగతి సాధించిందని, భవిష్యత్తులో కూడా ఆయన ప్రజాసేవలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ ప్రతినిధులు, వివిధ



గ్రామాల బాధ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మలచెరువులో నీళ్లున్నా వరి వేయొద్దంటారా?

**అశ్వాపురం, ఆగస్టు 25 (జనంసాక్షి):**



తుమ్మలచెరువులో ప్రస్తుతం సుమారు 10 అడుగుల నీరు ఉన్నప్పటికీ ఆయకట్టు రైతులను వరి సాగు చేయొద్దని అధికారులు సూచించడం సరికాదని నెల్లిపాక పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి అన్నారు. ఒకవైపు వరి వేయొద్దని చెబుతూ, మరోవైపు మారెళ్లపాడు ద్వారా నీళ్లు అందిస్తామని చెప్పడం రైతుల్లో అయోమయానికి గురిచేస్తోందన్నారు. మారెళ్లపాడు ప్రాజెక్టు కేవలం తుమ్మలచెరువుకే కాకుండా అశ్వాపురం మండల రైతాంగం మొత్తానికి సాగునీరు అందించేందుకు చేపట్టినదని పేర్కొన్నారు. వరుస పర్యటనలకే పరిమితం కాకుండా డీపీఆర్ ప్రకారం పూర్తి ఆర్థిక అనుమతులు తీసుకొచ్చి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు స్పష్టమైన సాగునీటి ప్రణాళికతో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ తరపున కోరారు.

## ఆరోగ్య కేంద్రాల్లో మొక్కలు నాటిన వైద్య ఆరోగ్య శాఖ

**చంద్రుగొండ, ఆగస్టు 25 (జనం సాక్షి):**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పరిధిలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు. చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుఖారం రాథోడ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాల్లో పచ్చదనం పెంచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్, వైద్యాధికారి డాక్టర్ రమేష్, సీహెచ్ఓ హరికృష్ణ, హెచ్ఈఓ రామ్ ప్రసాద్, హెచ్ఎస్ పూర్ణారావు, యూడీసీ హాజీ పాషా, ఫార్మసిస్ట్ లక్ష్మి, హెచ్ఏ శ్రీనివాసరావు, ఎస్ఎన్ఓ అక్కులయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### వనమహోత్సవ కార్యక్రమంలోసబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి )**

మొక్కలు నాటడమే కాదు నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. పెనుబల్లి మండలంలో మంగళవారంవనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొత్త లంకపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి పెంచేందుకు నిరంతర చర్యలు తీసుకోవాలని సూచించారు.

వనమహోత్సవం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పాటు, నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా వనమహోత్సవంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి రైతు సెప్టెంబర్ 10 లోపు పంటల నమోదు చేసుకోవాలి

**కల్లూరు ఆగస్టు 25(జనంసాక్షి)**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు సాగు చేస్తున్న వరి పంట వివరాలను సెప్టెంబర్ 10 లోగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని మాదాబత్తుల రూప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లోని రైతులు తమ వరి పంట వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది ద్వారా పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, పంట వివరాలతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.సొంత విత్తనం లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకుని సాగు చేస్తున్న రైతులు కూడా తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదు చేయని పక్షంలో భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాలు, పంట కొనుగోలు తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు సెప్టెంబర్ 10లోగా తప్పనిసరిగా తమ వరి సాగు వివరాలను నమోదు చేయించుకుని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంట సాగు వివరాలు అందుబాటులో ఉండేలా సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## ద్వారకా తిరుమల భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)**




ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం భద్రాచలం టీజీఎస్ఆర్టీసీ డిపో నుంచి రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. భద్రాచలం పరిసర ప్రాంతాల భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మొదటి బస్సు భద్రాచలం నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరి ఉదయం 10 గంటలకు ద్వారకా తిరుమల చేరుకుంటుంది. అక్కడి నుంచి మధ్యాహ్నం 12 గంటలకు తిరుగు ప్రయాణమై సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుతుంది. రెండో బస్సు ఉదయం 6.45 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి 11.45 గంటలకు ద్వారకా తిరుమల చేరుకుంటుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు భద్రాచలం చేరుతుంది. ఈ బస్సు పాల్వంచ, జగన్నాథపురం, దమ్మపేట, చింతలపూడి మీదుగా ద్వారకా తిరుమల వెళు ‌ంది.ఈ బస్సుల్లో పెద్దలకు రూ.170, పిల్లలకు రూ.90 చార్జీగా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ జంగయ్య పేర్కొన్నారు. భక్తులు ఈ రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం

**✧ గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ✧ మండల అభివృద్ధి అధికారి ధరావత్ సోమ్లాల్ ✧ కెప్టెన్ బంజార గ్రామంలో ఘనంగా వనమహోత్సవం ✧ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి ✧ పచ్చని చెట్లు ప్రగతి ప్రకృతి మెట్లు ✧ భావితరాలకు జీవన ఆధారం పండ్లు ఫలాలు**

కామేపల్లి,ఆగస్టు 25 (జనం సాక్షి):

మండలంలోని కెప్టెన్‌బంజార గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం మంగళవారం గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు సర్పంచ్ అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ అచ్చమ్మ తెలిపారు. మొక్కలు నాటిన ప్రతి మనిషి ప్రాణంగా కాపాడవలసిన బాధ్యత మనపై ఉందని చెట్టు పెద్ద వృక్షంగా మారి కార్బన్ డియాక్సైడ్ తో పాటు చెడు గాలులను పిలిపించుకొని ప్రతి మనిషికి జీవులకు చెట్టు ద్వారా మంచి ఆక్సిజన్ ఇస్తుందని మొక్క నాటిన ప్రతి మనిషికి చెట్టుగా మారి పండ్ల ఫలాలను ఆహారంగా ఇస్తుందని ఇట్టి వల్ల మన ఆరోగ్యం ఆనంద దైవకంగా సాగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధరావత్ సోమలాల్,ఏపీఓ శ్రీ రాణి,సెక్రటరీ రాంలాల్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేగాకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రామనాథం

**పినపాక, ఆగస్టు25(జనం సాక్షి):**



మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రేగా, అనంతరం బీఆర్ఎస్‌లో చేరి ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శించడం సరికాదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పకుండా ర్యాలీలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నిరాధార ఆరోపణలు చేస్తే రాజకీయంగా సమాధానం చెబుతామని రామనాథం స్పష్టం చేశారు.

## బత్తులపల్లి గ్రామపంచాయతీలో హరితహారం కార్యక్రమం

**కల్లూరు ఆగస్టు 25 (జనంసాక్షి)**



వన మహోత్సవంలో భాగంగా బత్తులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు ఉమరాణి ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ పాలకవర్గ సభ్యుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి, పూజలు చేసి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధిలో, ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి అంతర్గత రహదారులు ఆర్ అండ్ బి రహదారి వెంబడి మొక్కలు నాటారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి ఇంకుడు గుంతల నిర్మాణానికి ఎంపీడీవో చంద్రశేఖర్, ఈజీఎస్ ఏపీవో హేమమాలిని సర్పంచ్ ఉమారాణి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## బోడు, లచ్చగూడెం లో ఘనంగా వన మహోత్సవం

**టేకులపల్లి, ఆగస్టు 25(జనంసాక్షి):**

వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో భాగంగా వనమహోత్సవం కార్యక్రమంను బోడు, లచ్చగూడెం గ్రామపంచాయ తీలలో సర్పంచులు పొదేం స్వరూప,ఎదుల్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం వనమహోత్సవం చేపట్టారు.బోడు గ్రామం నందు గుట్ట చెరువు పై ఈత, ఖర్జూర మొక్కలను నాటించారు.లచ్చగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో 200 పూల, పండ్ల మొక్కలను నాటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయం నుండి అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవికుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతి, పిఎస్ లు, టి ఏ లు, ఎఫ్ ఏ లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై, అటవీ శాఖ ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్ బి ఓ లు, పోలీస్ సిబ్బంది వార్డ్ మెంబెర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నీట్-పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి



**○రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**○వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**దివాకర టిఎస్, సిపి సునీల్ దత్**

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు -25 (జనంసాక్షి)**

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి పాలసీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం లోటు వర్షపాతం నమోదైందని, వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, త్రాగునీటి లభ్యత, తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు నీట్?పీజీ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత రిపోర్టింగ్ సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి మౌళిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ కు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అభ్యర్థుల గుర్తింపు, ఫ్రిస్కింగ్‌ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.

మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు, తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని, ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్, నోడల్ అధికారుల ద్వారా పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది తెలంగాణను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని తెలిపారు.

ప్రతి జిల్లాలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతాల పరిధిలో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సీఎస్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు రహదారులు, పార్కింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సీఎస్ సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యత నిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల సహజ, చారిత్రక ప్రత్యేకతలను కాపాడుతూ పర్యావరణ హితంగా అభివృద్ధి చేయాలని, ప్రతిజిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాలను ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి రాష్ట్ర ప్రత్యేకతను చాటాలని సూచించారు. సమగ్ర తెలంగాణ పర్యాటక పోర్టల్, కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ ప్రణాళికలు, రియల్‌టైమ్ డేటా వ్యవస్థల ద్వారా పర్యాటకులకు సులభతరమైన సేవలు అందించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వ్యర్థ రహిత పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పోలీస్, నీట్ పిజీ పరీక్ష సంబంధిత అధికారులు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి)**



వనమహోత్సవం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు అన్నదేవం, రాజపురం, ఎర్రగుంట ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనందకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్కలను పెంచి సంరక్షించినప్పుడే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు, అన్నదేవం, రాజపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈరు, రమేష్, ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి సునందరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కృష్ణసాగర్ ప్రభుత్వ ఐటీఐలో వాక్‌ఇన్ అడ్మిషన్లు

బూర్గంపహాడ్ ఆగస్టు 25 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం (భద్రాచలం) కృష్ణసాగర్‌లోని ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో 2026 ఆగస్టు సెషన్‌కు ఎన్‌సీవీటీ ప్యాటర్న్‌లో మిగిలిన సీట్ల భర్తీకి వాక్‌ఇన్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కృష్ణసాగర్ ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు తిబితి.బివశ్రీజీనిణజీనిజీ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఒరిజినల్ ధ్రువపత్రాల ఆధారంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ప్రతిరోజూ హాజరయ్యే అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని తెలిపారు. కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్ఐటీఐలో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వాక్‌ఇన్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వ హించనున్నట్లు వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ లాంగ్ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, 1 నుంచి 10వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఐటీఐ సర్టిఫికెట్లు, టీసీతో పాటు ఇతర సంబంధిత ధ్రువపత్రాలను తీసుకుని కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. ఇంతకుముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు కొత్తగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్‌లో 39, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్‌లో 9, అడ్వాన్స్‌డ్ సి.ఎన్.సి. మెషినింగ్ టెక్నీషియన్‌లో 17, బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫయర్‌లో 21, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ లో 35, ఇంజనీరింగ్ డిజైన్



టెక్నీషియన్‌లో 15, ఎలక్ట్రిషియన్‌లో 9 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆయా కోర్సుల వ్యవధి ఒకటి నుంచి రెండేళ్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు.



# విద్యానగర్ పంచాయతీలో కోతులు కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు,సర్పంచ్ కి సిపిఎం వినతి**

**చుంచుల్లి మండలం 25 ఆగస్టు జనంసాక్షి :**

విద్యానగర్ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కరించాలని ముఖ్యంగా కోతులు కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు కోరారు. విద్యానగర్ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ శాంతి శ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విద్యానగర్ పంచాయతీలో సిపిఎం బృందం అధ్యయనం ద్వారా కొన్ని సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా కోతులు కుక్కలు బెడద పంచాయతీ పరిధిలో తీవ్రంగా ఉందని దీనివలన ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైనేజీ సమస్య, కాలువల్లో చెత్త పేరుకు పోయిందనీ, ఒక చోట డ్రైనేజీ పైపు పగిలిపోయి మురుగునీరు రోడ్ల పైకి వస్తుందనీ అన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో దోమలు విపరీతంగా ఉంటాయని దోమ కాటు వలన మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని వార్డుల్లో ఫాగింగ్ చేసి బ్లీచింగ్ చల్లాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన సర్పంచ్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు నాయకులు గడల నరసింహారావు, ఎంఎస్ ప్రకాష్,కొత్తపల్లి రమేష్ బాబు, టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి

## 26.2 అడుగులకు చేరిన నీటిమట్టం..

**భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం 14.5 అడుగులుగా ఉన్న నీటిమట్టం మంగళవారం నాటికి 26.2 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు, నీటిమట్టం 30 అడుగుల వరకు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మహిళ కేసు పెడితే ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పాయంకు సంబంధం ఏమిటి ..?

### ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు..!

**పినపాక, ఆగస్టు25(జనంసాక్షి):**
మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు విమర్శించారు. పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేగా కాంతారావుపై నమోదైన కేసులను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని పేరం వెంకటేశ్వర్లు అన్నారు. మహిళ ఫిర్యాదు చేసి కేసు పెడితే ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సంబంధం ఏమిటో రేగానే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సొంత తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నిందలు వేయడం సరికాదన్నారు. రేగా కాంతారావు మాట్లాడే తీరు, పరుష పదజాలం ఉపయోగించడం ఆయన రాజకీయ సంస్కృతిని తెలియజేస్తోందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. రాజకీయంగా తాను అంత సమర్థుడినని భావిస్తే పినపాక




నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో ఆయనను ఎందుకు తిరిగి గెలిపించలేదో ఆలోచించుకోవాలని అన్నారు. పినపాక నియోజకవర్గంలో హడావుడి రాజకీయాలు చేయడం తప్ప రేగా కాంతారావు సాధించింది ఏమీ లేదని పేరం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆయన వ్యవహారశైలిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు , ఉప సర్పంచు లు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనమే లక్ష్యంగా.. మొండికుంటలో వనమహోత్సవానికి శ్రీకారం

### డంపింగ్ షెడ్డు, స్మశానవాటిక ఆవరణల్లో మొక్కలు నాటిన సర్పంచ్ మర్రి సంధ్య..

**అశ్వాపురం, ఆగస్టు 25 (జనంసాక్షి):**
మొండికుంట గ్రామపంచాయతీలో సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొండికుంట గ్రామంలోని డంపింగ్ షెడ్డు ఆవరణలో, బిజీ కొత్తూరు గ్రామంలోని స్మశానవాటికలో గ్రామ మహిళలతో కలిసి మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు గ్రామ పరిసరాలను ఆహ్లాదకరంగా, పర్యావరణహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. నాటిన మొక్కలను కాపాడటం ద్వారా మాత్రమే వనమహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివారెడ్డి, పాలకవర్గ సభ్యులు తోట చైతన్య, కొల్లు మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఫీల్డ్



అసిస్టెంట్ భాస్కర్, బిజీ కొత్తూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## "ముందు నీపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పు..

# తర్వాత కాంగ్రెస్‌పై మాట్లాడు!"

### రేగా కాంతారావుపై మండల కాంగ్రెస్ తీవ్రస్థాయిలో ధ్వజం ?

### మంత్రులు, ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్..

**అశ్వాపురం, ఆగస్టు 25 (జనంసాక్షి):**
మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మణుగూరులో రేగా కాంతారావు నిర్వహించిన ర్యాలీలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఓరుగంటి



వీరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఘాటుగా స్పందించారు."తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలకు ముందుగా పినపాక ప్రజలకు సమాధానం చెప్పాలి.. ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి" అని రమేష్‌బాబు అన్నారు. తనపై వచ్చిన ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు, మంత్రులపై నిరాధార ఆరోపణలు చేయడం రాజకీయ బాధ్యతారాహిత్యమన్నారు.ఒక మహిళ చేసిన ఫిర్యాదుకు కాంగ్రెస్ పార్టీకి, మంత్రులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కోర్టు ఆధారాలు లేవని చెప్పిందే తప్ప, రేగా కాంతారావును "నిర్దోషి"గా ప్రకటించలేదని అన్నారు. వ్యక్తిగత ఆరోపణలను రాజకీయ కుట్రగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు."ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయిని దిగజార్చేలా మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు" అని రమేష్‌బాబు హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ తరఫున తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత కేసులను రాజకీయ కుట్రగా చిత్రీకరించడానికి తేడా ఉందని అన్నారు.సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, వూసా అనిల్, వేములపల్లి రమేష్, సర్పంచ్‌లు మచ్చా నరసింహారావు, కలివేటి సరిత, ఎట్టి నరేష్, కుంజా జాను, సప్కా పిచ్చయ్య, పోడియం పవన్, ఉపసర్పంచ్‌లు కోండ్రు విజయలక్ష్మి, హర్షా నాయక్, మాజీ ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు బట్ట సత్యనారాయణ, కాకా రాములు, సోడే వెంకటేశ్వర్లు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూము రాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, సామకూర వెంకన్న, కోండ్రు రామచంద్రయ్య, మానాది వెంకన్న, తెల్లం నాగరాజు, ఇర్పా లక్ష్మణ్, పిట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో దుప్పి..



## గర్భంలో పిండాన్ని కాపాడేందుకు వైద్యుడి విఫలయత్నం..

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు25 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేటగాళ్ల దుశ్చర్యకు ఓ నిండు గర్భిణీ దుప్పి బలైంది. అటవీ ప్రాంతంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులో చిక్కుకుని తీవ్రంగా గాయపడిన ఆడ దుప్పి.. ప్రాణాల కోసం పోరాడుతూ చివరకు మృత్యువాత పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. విషాదకర విషయం ఏమిటంటే మృతి చెందిన దుప్పి కడుపులో చిన్న పిండం ఉండటం, దానిని బయటకు తీసి కాపాడేందుకు వైద్యుడు చేసిన ప్రయత్నం కూడా ఫలించకపోవడం అందరినీ కలచివేసింది.

**ఉచ్చులో చిక్కుకుని తీవ్ర గాయాలు**

అటవీ ప్రాంతంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులో దుప్పి చిక్కుకున్నట్లు సమాచారం. ఉచ్చు కారణంగా దుప్పికి తీవ్ర గాయాలు కావడంతో పాటు రక్తస్రావం జరిగినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి దుప్పిని పాల్వంచ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే దుప్పి పరిస్థితి అత్యంత విషమంగా మారింది.

**హుటాహుటిన వచ్చిన వైద్యుడు**

అత్యవసర విధుల్లో ఉన్న డాక్టర్ ఇందు తేజకు సమాచారం అందడంతో ఆయన హుటాహుటిన పాల్వంచ వెటర్నరీ ఆసుపత్రికి చేరుకున్నారు. దుప్పి పరిస్థితిని పరిశీలించి ప్రాణాలు కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అప్పటికే అధిక రక్తస్రావం, తీవ్ర గాయాలతో దుప్పి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్సకు స్పందించలేదు.

**కడుపులో పిండం కాపాడేందుకు విఫలయత్నం**

మృతి చెందిన దుప్పి గర్భిణీ అని గుర్తించిన వైద్యుడు.. కడుపులో ఉన్న పిండాన్ని బయటకు తీసి అయినా ప్రాణాలతో కాపాడేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. అయితే దుప్పి అప్పటికే మృతి చెందడంతో ఆ ప్రయత్నం కూడా ఫలించలేదు. తల్లి దుప్పితో పాటు కడుపులోని పిండం కూడా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

**వైద్యం సకాలంలో అందితే బతికేదా?**

దుప్పిని అటవీ సిబ్బంది పరిస్థితి విషమంగా ఉన్న సమయంలోనే ఆసుపత్రికి తీసుకొచ్చారని సమాచారం. అత్యవసర సమయంలో వైద్య సేవలు వెంటనే అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అటవీ సిబ్బంది, స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సకాలంలో అత్యవసర చికిత్స అందుబాటులో ఉండి ఉంటే దుప్పి ప్రాణాలను కాపాడే అవకాశం ఉండేదేమోననే చర్చ స్థానికంగా వినిపిస్తోంది. అయితే దుప్పి అప్పటికే తీవ్ర రక్తస్రావం, గాయాలతో విషమ పరిస్థితిలో ఉండటంతో కచ్చితమైన కారణాలను వైద్యపరీక్షల అనంతరం మాత్రమే నిర్ధారించాల్సి ఉంది.

**వేటగాళ్లపై ఉక్కుపాదం మోపాలి..**

వన్యప్రాణులను లక్ష్యంగా చేసుకుని అడవుల్లో ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న వేటగాళ్లపై అటవీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉచ్చులు వన్యప్రాణులకు కనిపించకుండా ఉండటంతో అవి చిక్కుకుని తీవ్రంగా గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, అటవీ ప్రాంతాల్లో గస్తీని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచడంతో పాటు అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఉచ్చుల గుర్తింపు కోసం తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. వన్యప్రాణుల సంరక్షణకు నిరంతర గస్తీ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, వేటగాళ్లపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పనిసరి అని అంటున్నారు.



**దుప్పికి పోస్టుమార్టం..**

మృతి చెందిన దుప్పికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అటవీ అధికారులకు అప్పగించనున్నట్లు డాక్టర్ ఇందు తేజ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దుప్పి మృతికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. అనంతరం అటవీ అధికారులు నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, వేటకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ఒకవైపు అటవీ సిబ్బంది దుప్పి ప్రాణాలను కాపాడేందుకు వెంటనే ఆసుపత్రికి తరలించగా, మరోవైపు అత్యవసర సమయంలో వైద్య సేవల లభ్యతపై ప్రశ్నలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పాల్వంచలో అత్యవసర వెటర్నరీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వేటగాళ్లను అడ్డుకునేందుకు అటవీ ప్రాంతాల్లో నిఘా, గస్తీని మరింత పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మధిర మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం ఎప్పుడు?

## ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వని ప్రభుత్వం.. మదుపల్లి గోపాలరావు







**మధిర, ఆగస్టు 25 (జనంసాక్షి):**
మధిర మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపాలిటీ లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు డ్రైనేజీ పారిశుధ్యం వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రజల అనేక రకాలు ఇబ్బంది పడుతున్నారని సుందరయ్య నగరంలో రోడ్లు సక్రమంగా లేక అంబులెన్స్ పోయే సౌకర్యం లేక ఒక వ్యక్తి కూడా మరణించడం జరిగిందని రామాలయం రోడ్ లో సైడ్ డ్రైనేజీ కోసం తీసిన గుంటలను నింపక పోవడం వల్ల టూ వీలర్ వెహికల్ మీద నుండి కింద పడి దెబ్బ తగలడమే కాకుండా కాళ్లు కూడా విరిగాయని ఇలా చెప్పుకుంటూ పోతే మధిర మున్సిపాలిటీలో అనేక రకాల యాక్సిడెంట్లు దెబ్బలు తగిలాయని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వార్డులలో సందర్శించిన సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి , మదుపల్లి గోపాలరావు కు ప్రజలు అనేక సమస్యలను వివరించడంతో పాటు ప్రజల యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు మధిర మున్సిపాలిటీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందారని కోట్ల రూపాయల అభివృద్ధిని మాటల రూపంలో తప్ప చేతల రూపంలో ఎక్కడ కనిపించడం లేదని శిలాఫలకాలను,100 సంఖ్యలలో ప్రారంభోత్సవాలను చేయటం తప్ప లెదర్ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు లాంటి పనులను ఎక్కడా పూర్తి చేసినట్లుగా కనిపించడం లేదన్నారు. మధిరను అభివృద్ధి పేరుతో రోడ్లను తవ్వి పెద్ద పెద్ద గుంటలు పెట్టడం వల్ల చాలామంది కాళ్లు చేతులు విరగటం యాక్సిడెంట్లు కావటం చనిపోవడం జరిగిందని అన్నారు. మధిరలో సామాన్య ప్రజలకు అవసరమయ్యే రోడ్లు డ్రైనేజీలు పారిశుధ్యం ఇండ్లు ఇళ్ల స్థలాలు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి కావలసిన ఎక్విప్మెంట్స్ లాంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ప్రజల కోరుకొని సైడ్ డ్రైనేజీ, వైరా నదిపై వాళ్ళ, మధిర చుట్టుపక్కల ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రజలకు ఉపయోగపడని పనులను కమిషన్ల కోసం చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధికారం వచ్చే మూడు సంవత్సరాలు అయిపోవస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేపడుతున్నారని ఇప్పటికైనా ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఇంకా మీ పదవీకాలం రెండు సంవత్సరాలు కూడా లేదని, ఇప్పటికైనా ప్రజల అవసరాల ను దృష్టిలో పెట్టుకొని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ పరిధిలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, వార్డు మెంబర్లకు, అభివృద్ధి కమిటీకి సమస్యలను ప్రజల ఇబ్బందులను స్వయంగా చూపించడానికి సిపిఎం బృందం సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా మేము పరిశీలించిన సమస్యలను త్వరలో పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నర్సింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, మండల కార్యదర్శి మందా సైదులు, మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర, సిపిఎం పార్టీ నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పంతంగి నాగయ్య, పెంటి వెంకటరావు భాస్కరరావు పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి స్కూటీపై వెళ్లి అదృశ్యం

### - కోట ప్రసాద్ కోసం గాలింపు



బూర్గంపహాడ్ ఆగస్టు 25 (జనంసాక్షి)
భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన కోట ప్రసాద్ (ఫొటోలో ఉన్న వ్యక్తి) అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రసాద్ ఈ నెల 17న ఇంటి నుంచి ఎరుపు రంగు స్కూటీపై బయటకు వెళ్లాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ప్రసాద్ భార్య కోట ధనలక్ష్మి మంగళవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ ఐ మేడా ప్రసాద్ కేసు నమోదు చేసి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ప్రసాద్ ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు వెంటనే బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ 87126 82056 నంబర్‌కు లేదా అతని భార్య ధనలక్ష్మి సెల్‌ఫోన్ 99519 40428కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమం



**కల్లూరు ఆగస్టు 25(జనం సాక్షి)**
రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు, వర్కర్స్, పెన్షనర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాలని కల్లూరు మండల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల హెడ్‌క్వార్టర్స్‌లోని కల్లూరు తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించి ఉద్యమ కార్యాచరణపై చైతన్యపరిచారు. ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల సమర్థవంతమైన అమలు, సిపిఎస్ రద్దు, ఉద్యోగులు?పెన్షనర్ల 64 డిమాండ్ల పరిష్కారం తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర జేఏసీమూడు దశల ఉద్యమానికి పిలుపునిచ్చిందని నాయకులు తెలిపారు. మూడు దశల పోరాటంలో భాగంగా ఆగస్టు 27 చలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలుసెప్టెంబర్ 10 నచలో హైదరాబాద్ కార్యక్రమం. తలపెట్టినట్టు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఐక్యంగా కదిలి మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాలని, న్యాయమైన హక్కులు సాధించే వరకు ఐక్య ఉద్యమాన్ని కొనసాగించాలని మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీనాయకులు కే. విజయ్ కుమార్, వై. అప్పారావు, జి. సుధీర్, కే. ఫ్రాన్సిస్, ఎస్. పుల్లారావు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఏడాది వనమహోత్సవాలు నిర్వహించాలి: మున్సిపల్ కమిషనర్

- రాబోయే రోజుల్లో మనుగడ ప్రశ్నార్థకమవుతోంది
- మొక్కలు నాటకపోతే భవిష్యత్ సర్వనాశనమే!
- సుమారు 1500 పైగా మొక్కలు నాటారు..





**మణుగూరు, ఆగస్టు 25 (జనంసాక్షి):**
మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చు అని మణుగూరు మున్సిపల్ కమిషనర్ టీ ప్రసాదరావు అన్నారు. మంగళవారం వనమహోత్సవం కార్యక్రమం ద్వారా బాలల సదనం పిహెచ్సి లలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
"వృక్షో రక్షతి రక్షితః" మనం చెట్లను కాపాడితే, అవి మనల్ని కాపాడతాయి. భూతాపాన్ని తగ్గించాలన్నా, సకాలంలో వర్షాలు కురవాలన్నా, భవిష్యత్తు తరాలు బ్రతకాలన్నా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి. ప్రభుత్వాల మీదో, అధికారుల మీదో నెట్టేయకుండా.. మన ఇంటి నుండి, మన వీధి నుంచే ఈ మార్పు మొదలు కావాలి. ఇల్లు ఉంటే మొక్క ఉండాలి, ఖాళీ స్థలం కనిపిస్తే పచ్చదనం నిండాలి. రాబోయే తరాలకు మనం ఇచ్చే ఆస్తి బంగారమో, ఇళ్లో కాదు.. కనీసం తాగడానికి నీరు, పీల్చడానికి స్వచ్ఛమైన గాలి కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితికి దిగజారిపోతున్నాం.రేపటి తరాన్ని బ్రతికించుకుందామా? లేక కాలుష్య కోరల్లో నలిపేద్దామా? నిర్ణయం మన చేతుల్లోనే ఉంది. ఇకనైనా మాటలు ఆపి, చేతల్లో చూపిద్దాం.. మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం!

**మొక్కలతో ఎన్నో ప్రయోజనాలు:**
మొక్కలు హానికరమైన కార్బన్ డైయాక్సైడ్‌ను పీల్చుకుని, మనకు కావలసిన ఆక్సిజన్‌ను అందిస్తాయి. గాలిలోని దుమ్ము, ధూళి రసాయన వాయువులను ఫిల్టర్ చేసి వాతావరణాన్ని శుభ్రపరుస్తాయి. చెట్ల వేళ్లు వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి, భూగర్భ జల మట్టాన్ని పెంచుతాయి. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు మట్టి కొట్టుకుపోకుండా చెట్ల వేళ్లు గట్టిగా పట్టి ఉంచుతాయి.
భూతాపం తగ్గించి, సకాలంలో వర్షాలు కురవడానికి తోడ్పడతాయి. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు లేదా ముఖ్యమైన రోజుల్లో కనీసం ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలి. ఇంటి చుట్టూ స్థలం లేకపోతే కుండీలలో చిన్న చిన్న మొక్కలు పెంచవచ్చు. పాఠశాలలు, కళాశాల్లో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడమే కాదు, అవి పెద్దయ్యే వరకు వాటిని కాపాడటం కూడా మన బాధ్యతే..

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి:**
మనం పీల్చే గాలి విషపూరితమైపోతోంది. తాగే నీరు అడుగంటిపోతోంది. ఎండలు మండిపోతున్నాయి. ఇవన్నీ ప్రకృతి మనకు ఇస్తున్న హెచ్చరికలు. పర్యావరణాన్ని మనం ఎంతగా హింసిస్తున్నామో చెప్పడానికి రోజురోజుకూ మారుతున్న వాతావరణ పరిస్థితులే నిదర్శనం. కాంక్రీట్ అడవులను పెంచుకుంటూ పోతూ, నిజమైన అడవులను నరికేస్తున్న మానవుడి స్వార్థానికి భూదేవి అగ్నిగుండంలా మారుతోంది. ఈ వినాశనానికి అడ్డుకట్ట వేయాలంటే మనకున్న ఏకైక ఆయుధం మొక్కలు నాటడం మీరు మీ ఇంటి ఆవరణలో ప్రభుత్వ కార్యాలయల్లో,బహిరంగ ప్రదేశాల్లోనా మొక్కలు నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందుతాయి. పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు నాటడం అత్యంత ముఖ్యమైన ప్రాథమిక అడుగు. మొక్కలు నాటడం ద్వారా మన భూమికి, మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇవాళ సుమారు 1500 పైగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, ఆర్పీఎస్ మహిళలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, బాలల సదనం టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలంలో విజయవంతంగా వనమహోత్సవం



ఎర్రుపాలెం, ఆగష్టు 25 (జనంసాక్షి): విజయవంతంగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎర్రుపాలెం ఎంపీడీవో, ఎం.ఎస్.ఎస్.శారదా దేవి, ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచులు ఈజీఎస్ ఐకెపి శాఖల అధికారుల తో పలువురు ప్రజాప్రతినిధుల తో కలిసి మొక్కలు నాటి విజయవంతంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎం.ఎస్.ఎస్.శారదా దేవి, మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా అవకాశం ఉన్నంతవరకు మొక్కలు పెంచి హరిత గ్రామాలుగా తీర్చిదిద్ది, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్, ఏపీవో, నాగరాజు, ఐకెపి సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎమ్మెల్యేపైనే బీసీ పార్టీ అధినేత పోటీనా?

○తీన్మార్ మల్లన్న తీరు విడ్డూరంగా ఉంది

○ఆలేరులో బీసీల ఐక్యతను దెబ్బతీయొద్దు

○కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు ధ్వజం



మోటకొండూరు, ఆగష్టు 25(జనంసాక్షి): బీసీ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న వ్యవహారశైలి విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు విమర్శించారు. ఆలేరు ఎమ్మెల్యే, బీసీ నాయకుడైన బీర్ల ఐలయ్యపైనే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని తీన్మార్ మల్లన్న ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా రఘునాథ రాజు మాట్లాడుతూ.. "బీసీల ఐక్యత, రాజ్యాధికారం గురించి వేదికలపై గొప్పగా మాట్లాడే తీన్మార్ మల్లన్న తీరు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఆలేరు నియోజకవర్గంలో ఓసీ వర్గానికి చెందిన అభ్యర్థిపై సుమారు 50 వేల మెజారిటీతో గెలిచిన బలమైన బీసీ నాయకుడు బీర్ల ఐలయ్య. అలాంటి బీసీ నాయకుడు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానంలోనే మల్లన్న పోటీకి దిగాలని చూడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం," అని ఎద్దేవా చేశారు. బీసీ నాయకత్వాన్ని బలపరచాల్సిన స్థానంలో, సొంత వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉన్న చోటే పోటీకి దిగడం ద్వారా తీన్మార్ మల్లన్న బీసీల ఐక్యతను దెబ్బతీస్తున్నారని రఘునాథ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ పత్రిక సమావేశంలో పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య గారు జిల్లా నాయకులు భూమండల శ్రీనివాస్ గారు మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ గారు యూత్ కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు సంగు శేఖర్ కొల్లూరి రంజిత్ బుగ్గ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించండి

### బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న కు వినతిపత్రం ఇచ్చిన టి ఎస్ పి ఈ యు -1535 నాయకులు



కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు25 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిటిపిఎస్ లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్య లను పరిష్కరించాలని ఆ కర్మాగార చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ను టి ఎస్ పి ఈ యు ( తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)-1535 నాయకులు కోరారు. మణుగూరులోని బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో మంగళవారం ఆయనకు టి ఎస్ పి ఈ యు-1535 వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఏ. వజీర్,రీజనల్ అధ్యక్షులు వి. ప్రసాద్, యూనియన్ స్టేట్ సంయుక్త కార్యదర్శి ఏ. వెంకటేశ్వర్లు, స్టేట్ కమిటీ సభ్యులు సిద్దెల హుస్సేన్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. బిటిపిఎస్ కు శాంక్షన్ పోస్టు మంజూరు చేయించాలని పేర్కొన్నారు. బీటీపీయస్ ఉద్యోగులకు కోల్,డస్ట్ అలవెన్స్ లు ఇవ్వాలని చెప్పారు. కర్మాగారంలోని భూ నిర్వాసిత కోటాలో నియమితులైన హౌస్ కీపర్ల, ఆఫీస్ సబార్డినేటర్లను జేపీఎలుగా కన్వర్షన్ చేయాలని అన్నారు. హౌస్ కీపర్ ల నుండి జేపీఎ లుగా కన్వెన్షన్ కావడానికి మరో మూడు నెలలు అదనంగా గడువు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బి. వీరబాబు, బి. నరసింహారావు, తోట గోపి, గోల్డ్ శ్రీనివాస్, రత్నకర్,నాలి సాంబ, పెనుకొండ రమేష్, ఆఫీస్ సబార్డినేట్లు సలీం, తిరుపాల్ రెడ్డి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. జేఏసీ ఆందోళనను విజయవంతం చేయండి : విద్యుత్ ఉద్యోగులకు పి ఆర్ సి( పే రివిజన్ కమిటీ ) ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ( తెలంగాణ పవర్ ఎంప్లాయిస్) జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి జరుగు దశల వారి ఆందోళన ను విజయవంతం చేయాలని ఆ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి జి పి ఈ యు -1535 స్టేట్ ప్రెసిడెంట్ ఎం ఏ వజీర్ పిలుపునిచ్చారు. బీటీపీయస్ లో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దశల వారి ఆందోళనలో భాగంగా మొదటగా రిలే నిరాహార దీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## సంతాపం తెలిపిన ఎంపీజే బృందం



ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 25 (జనంసాక్షి) బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ సోమవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారనే వార్త ఎంతో బాధాకరమైన విషయం,మరియు ముస్లిం మైనారిటీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, దృష్టికి తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుండే వాడని గుర్తు చేసుకున్నారు. తాజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ఎంపీజే బృందం తెలియజేశారు.

## హుస్సేన్ నాయక్‌కు ఘన స్వాగతం



బూర్గంపహాడ్ ఆగస్టు 25 (జనంసాక్షి) జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు బీజేపీ సీనియర్ జిల్లా నాయకులు భూక్యా సీతారాం నాయక్ నివాసంలో ఘన స్వాగతం లభించింది. సీతారాం నాయక్ నివాసానికి మంగళవారం విచ్చేసిన హుస్సేన్ నాయక్‌ను బంజారా మాజీ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం సీతారాం నాయక్ వ్యక్తిగత కార్యాలయంలో హుస్సేన్ నాయక్‌ను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే బంజారా సర్పంచ్‌గా విజయం సాధించిన భూక్యా దివ్యశ్రీని అభినందించారు. భవిష్యత్‌లో ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం బీజేపీ నాయకులతో సమావేశమైన హుస్సేన్ నాయక్.. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజనుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బిజ్జం శ్రీనివాస రెడ్డి, బీరకా సాయి, వెంకన్న, హరిచంద్ర నాయక్, జానకిరామ్, భూక్యా వెంకటేష్, బాలు నాయక్, బానోత్ వెంకటేష్ రహీం తదితర రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాల పరిశీలనకు నోటీసులు

**ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 9 వరకు ధ్రువీకరణ పత్రాల స్వీకరణ**



చండ్రుగొండ, ఆగస్టు 25 (జనంసాక్షి): ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చండ్రుగొండ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ మంగళవారం ఓటర్ల నమోదు అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఓటర్ల వివరాలను 2002 సంవత్సరపు ఓటర్ల జాబితా వివరాలతో ఇప్పటివరకు అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే కొందరు ఓటర్ల వివరాలు 2002 సంవత్సరపు ఓటర్ల జాబితాలో లేకపోవడంతో అనుసంధానం చేయలేకపోయినట్లు తెలిపారు. అలాగే అనుసంధానం చేసిన వారిలో కొందరి వివరాల్లో తప్పులు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. నోటీసుల్లో పేర్కొన్న తేదీ, సమయం, స్థలానికి సంబంధిత ఓటర్లు హాజరై తమ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. తమకు అందిన నోటీసుల ప్రకారం నిర్దేశిత తేదీలో హాజరై అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని అధికారులు కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రభుత్వాలకు జెన్ జీ, జెన్ ఆల్ఫా సవాల్ – అందే సత్యం

**హుజూర్‌నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి) :**
ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, అభ్యుదయ ఆలోచనలను నిర్బంధంగా నిరాకరించేందుకు, అణచివేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలకు జెన్ జీ, జెన్ ఆల్ఫా లాంటి కొత్త తరాలు తమ సరికొత్త తరహా ఉద్యమాలతో సవాలు విసురుతున్నాయని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు అందే సత్యం అన్నారు. హుజూర్‌నగర్‌లో స్పందన సామాజిక అధ్యయన వేదిక నిర్వాహకులుగా ఉండి, డిస్ట్రిక్ట్ ఫార్మసీ ఆఫీసర్‌గా ఉద్యోగ విరమణ చేసిన కాకి పరాబ్ కుమార్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన ఆచరణతో స్పందన సంస్థ పట్టణంలోని అన్ని వర్గాల ఆదరణ పొందిందని అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న మాట్లాడుతూ సమాజం మానవీయంగా పురోగమించడానికి ప్రేమ ఒక ప్రేరణగా, ప్రశ్న ఒక సాధనంగా నిలిచాయని, వాటిని కాపాడుకోవడం మన ముందున్న కర్తవ్యమని అన్నారు.డా. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిబద్ధతగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సామాజిక కార్యక్రమాల్లో తనదైన ప్రత్యేకత నిలబెట్టుకున్నందుకు పరాబ్ కుమార్ అభినందనీయుడని అన్నారు.
మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ మోడల్ రోడ్, టౌన్ హాల్ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాల్లో అందరినీ కలుపుకుని ముందుకెళ్లడంలో స్పందన సంస్థ విజయం సాధించిందని, ఇక ముందు కూడా అలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సభలో వచ్చిన సూచనల మేరకు వైద్య సేవల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంకా పలు ఉపాధ్యాయ, ఉద్యోగ, సాంస్కృతిక సంఘాల నాయకులు పాల్గొని హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలలో సుదీర్ఘకాలం ఫార్మసిస్ట్‌గా పరాబ్ కుమార్ అందించిన సేవలను, స్పందన ద్వారా చేపట్టిన సామాజిక, సాంస్కృతిక, నిర్మాణాత్మక కార్యక్రమాల్లో ఆయన పాత్రను అభినందించారు.
అనంతరం పరాబ్ కుమార్ మాట్లాడుతూ ఆందోళనకరంగా మారుతున్న సామాజిక వాస్తవాలను మంచి దిశగా మళ్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అన్ని వర్గాల ఆదరణతోనే స్పందన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని అన్నారు. పలువురు కళాకారులు తమ ప్రబోధాత్మక గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్, పల్లె వెంకట్ రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, మేకల నాగేశ్వర్ రావు, కంబాల శ్రీనివాస్, హరిబాబు, కాకి అజయ్, ఎం. వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్, కె.వి. సత్యనారాయణ, ఆర్. శ్రీనివాస్, శాంతి తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మాలే వెంకటరెడ్డి నియామకం

**కనగల్లు, ఆగస్టు 25 (జనంసాక్షి)**
బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండలంలోని చిన్న మాదారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాల వెంకటరెడ్డి ని నియామకం చేశారు. సందర్భంగా మాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జిల్లా పార్టీ నాయకులకు, మండల పార్టీ నాయకులకు వివిధ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసనట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు,జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తాజుద్దీన్ సేవలు మరువలేనివి





**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 25 (జనంసాక్షి)**
డిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నేత తాజుద్దీన్ భౌతిక కాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మైనారిటీ వర్గాల కోసం తాజుద్దీన్ చేసిన సేవలు మరువలేనివి, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు.మంగళవారం ఖమ్మం నగరంలో తాజుద్దీన్ పార్థివదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా తాజుద్దీన్‌తో తనకున్న అనుబంధాన్ని, పార్టీకి మరియు మైనారిటీ వర్గాల కోసం ఆయన అందించిన సేవలను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేసుకున్నారు. తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనారిటీ వర్గాలకు తీరని లోటని, ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేరని పువ్వాడ అన్నారు. తాజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## తాజుద్దీన్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ గ్భ్రాంతి

**ఖమ్మం, ఆగష్టు 25 (జనం సాక్షి)**
బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ నేత మహమ్మద్ తాజుద్దీన్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ బలోపేతానికి తాజుద్దీన్ ఎంతో కృషి చేశారని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే వారని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ వర్గాలకు, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.



## తల్లికి కడుపుకోత మిగిల్చి కానరాని లోకానికి వెళ్లిన కొడుకు

### శోకసముద్రములో స్నేహితులు కుటుంబ సభ్యులు..

**కనగల్లు, ఆగస్టు 25 (జనంసాక్షి)**
చదువును మధ్యలోనే ఆపేసి వృత్తిలో చేరి మంచి పనోడై తాను సంపాదించిన సంపాదనతో కుటుంబానికి చేదోడుగా నిలబడతాడు అనుకున్న కొడుకు కానరాని లోకానికి వెళ్లి తల్లికి కడుపుకోత మిగిల్చాడు.. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మండలి నరేష్ ను చిన్న పనం నుంచే అల్లారుముద్దుగా పెంచి చదువుకునే వయసు రాగానే పాఠశాలకు పంపారు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడం తో చదువు ను మధ్యలోనే మానివేసి మెకానిక్ పనిలో చేరాడు. మెకానిక్ పనిలో మంచిగా నైపుణ్యత పొంది స్వయం ఉపాధిలో నిలబడతాడని కుటుంబ సభ్యులు భావించారు. మెకానిక్ పనులకు వెళ్లకపోవడంతో తల్లి ఎందుకు పనికి పోతలేవని మందలించింది. ఆమె మాటకు మనోవేదన చెందిన నరేష్ ఇంట్లో ఎవరూ లేనిది చూసి పురుగుల మందు తాగి స్పృహ కోల్పోయి నాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయించిన ఫలితం లేకపోవడంతో నరేష్ పరిస్థితి అప్పటికే విషమించి కుటుంబ సభ్యుల ఎదుటనే తుది శ్వాస విడిచాడు. కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లి , కుటుంబ సభ్యులు శోకసముద్రములు మునిగారు. నరేష్ శవయాత్ర కొనసాగుతున్నంతసేపు స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీటి పర్వతమై అతన్ని చివరి చూపు చూసి స్మశాన వాటికలో స్థితికి తల్లి నిప్పంటించారు.

**నరేష్ కళ్ళు ఇద్దరికీ చూపు ..**
ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన నరేష్ కళ్ళను లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్



ట్రస్ట్ సంస్థకు నేత్రదానం చేయగా ఇద్దరి కార్నియల్ అందులకు కంటి చూపును ప్రసాదించాయి.

## ఎల్లమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు..

**కనగల్లు, ఆగస్టు 25 (జనంసాక్షి):** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బి ఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆయన పేరున గోత్రనామార్చన కార్యక్రమాలను చేపట్టారు.





అనంతరం భూపాల్ రెడ్డి పై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. అనంతరం కేకులు కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్, కనగల్, జి ఎడవల్లి పిఎసిఎస్ సొసైటీ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, డి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాష, బుడమర్లపల్లి సర్పంచ్ కారింగ్ జానయ్య గౌడ్ మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య, బండమీది రాముువైస్ చైర్మన్ మల్లేష్, జోనల్ గడ్డ శేఖర్ రెడ్డి, ఆవురేసి శ్రీను, ఎర్ర మాద వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, నల్లబోతు యాదగిరి, జినుకుంట్ల అంజయ్య, జిన్ కుంట్ల శ్రీశైలం, మరి రేణుక, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, కొమ్ము గోని పాపయ్య, పగుడాల వెంకన్న, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం

# సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు**

**కొండమల్లేపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలో గల గుమ్మడవల్లి గ్రామంలో మంగళవారం కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో పేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు కల్పిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి వినియోగం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం రేషన్ కార్డు ఉన్న పేద కుటుంబాలకు





నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం యువతకు వేల ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ ఆదిరాల సుమలత రమేష్, ఉప సర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ వర్కాల సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బందితో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం: గుండు నరేందర్

**జనంసాక్షి, మిర్యాలగూడ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండు నరేందర్ గౌడ్ అన్నారు. వన మహోత్సవం లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన ఎం పి డి వో శేషగిరి శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత రోజుల్లో చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నది అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య తో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీవో రమేష్,గ్రామ కార్యదర్శి కోడిరెక్క శైలజ, ఉప సర్పంచ్ మైనం మురళి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని బిక్షం, గ్రామ వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ హాస్టల్‌ను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి శశికళ



**పి.ఏ.పల్లి,ఆగస్టు 25 (జనంసాక్షి):** పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌ను మండల ప్రత్యేక అధికారి శశికళ మంగళవారం తనిఖీ చేశారు.హాస్టల్‌లోని వసతి సౌకర్యాలు,విద్యార్థులకు అందుబాటులో ఉన్న గదులు, వంటగది, భోజనశాల,తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు తదితరాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్ నిర్వహణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.హాస్టల్‌ను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా హాస్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.తనిఖీ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, మండల విద్యాధికారి ధన్నె రాజు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పితామహుడిగా, బీసీ ఉద్యమాలకు ఆద్యుడు బిపి మండల్



**నేరేడుచర్ల ఆగస్టు 25 (జనంసాక్షి):** బీసీలకు 27% రిజర్వేషన్ కావాలని మండల సిఫా కమిషన్ సిఫార్సులను తయారు చేసి ఆ పోరాటంలో తన ముఖ్యమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన బింగేశ్వరీ ప్రసాద్ మండల్ చేసిన త్యాగం నిరుపమానమైనదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ పితామహుడిగా, బీసీ ఉద్యమాలకు ఆద్యుడిగా భారత మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప సింగ్ కు అత్యంత గౌరవనీయుడుగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడని ఆయన చూపిన బాటలోనే నేడు మనందరం ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదని నేడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నదని గత 12 సంవత్సరాలుగా జనగణనలో కుల గణన చేపట్టకుండా ఏకాభిప్రాయ సాధన పేరుతో వాయిదాలు వేస్తూ వస్తున్నదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రెండు లక్షల కోట్ల నిధుల తో కేంద్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బీసీ అభ్యున్నతికి పాటు పడాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలంతా ఏకమై బిజెపికి దాని మిత్రపక్షాలకి తగు గుణపాఠం నేర్పి గద్దె దించాలి ఆయన విజ్ఞప్తి చేశారు. .కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షులు చిలక రాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్ , బీసీ హక్కుల సాధన సమితి నాయకులు వాడాల భాస్కర్, బండి శ్రీనివాస్, కాసాని నాగరాజు, ఎస్కే పాషా ,నూతన గంటి నరసమ్మ, ఎల్లయ్య ధూళిపాళ నిఖిల్ ,చక్రవర్తి ,యరమాద శేఖర్ ,పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యతో విద్యార్థులకు కొత్త ఉత్సాహం

**దామెర భీమనపల్లి పాఠశాలలో ఘనంగా AXL ప్రోగ్రామ్ ప్రారంభం**


**మర్రిగూడ,ఆగస్టు 25 జనంసాక్షి** విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచే లక్ష్యంతో మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒచీఒ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రత్యేకంగా కంప్యూటర్ తరగతులను ఏర్పాటు చేసి ప్రారంభించారు.మర్రిగూడ మండల విద్యాధికారి జి. శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం కంప్యూటర్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ)పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా సులభమైన పద్ధతుల్లో బోధించేందుకు ంఎ ఆధారిత అభ్యసన విధానాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తన స్థాయికి అనుగుణంగా నేర్చుకునే అవకాశం కల్పించడం ద్వారా అభ్యసన ఫలితాలను మెరుగుపరచవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ ఒచీఒ ప్రోగ్రామ్‌ను విద్యార్థుల అభ్యసనతో అనుసంధానం చేస్తూ, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి, ఆత్మవిశ్వాసం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించి తన సామర్థ్యాన్ని చాటుకునేలా చేయడమే పాఠశాల లక్ష్యమన్నారు.కంప్యూటర్ తరగతుల ప్రారంభంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలో డిజిటల్ అభ్యసనం, ంఎ వినియోగం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభించనుంది.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీనా, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ అమీనాతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు : ఎమ్మెల్యే బత్తుల



**జనంసాక్షి, మిర్యాలగూడ:** విద్యార్థులతో పాఠశాల, హాస్టల్ పనులు చేయిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మంగళవారం నాడు మిర్యాలగూడ మండలం తుంగపాడు తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులతో పనులు చేయిస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే మోడల్ స్కూల్‌తో పాటు పలు గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి విద్యాసంస్థలకు వస్తారని, వారితో ఎలాంటి పనులు చేయించడం సహించేది లేదన్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థుల సమస్యలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## రోడ్డు మరమ్మత్తుల కోసం ఎమ్మెల్యేకు వినతి

బీబీనగర్ (జనంసాక్షి): బీబీనగర్ మండలం రాముని గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని గన్యగాని తండాలో ఇటీవల కురిసిన వర్షానికి ధ్వంసమైన రోడ్డు మరమ్మత్తుల పనులు చేయించాలని కోరుతూ సర్పంచ్ బానోతు గోపీ నాయక్ మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షాలు కురిసిన సమయంలో రాకపోకలకు తరచూ అంతరాయం కలుగుతుందని రోడ్డు మార్గంలో కల్వర్టుల నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు.

## మిత్రుడి కష్టంలో తోడుగా నిలిచిన పూర్వ విద్యార్థులు

వలిగొండ, ఆగస్టు 25(జనంసాక్షి ) మండలంలోని వేములకొండ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడు కి 2000-2001 విద్య సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ సహచరుడు రాజు అనారోగ్య పరిస్థితిని తెలుసుకొని 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఉపసర్పంచ్ అంబటి సాయి కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆపదలో ఉన్న మిత్రుడికి సహాయం అందించడం ద్వారా పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.



## అసమాన త్యాగాలకు నిలువెత్తు రూపం బీపీ మండల్ ధనుంజయ నాయుడు

హుజూర్‌నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి) : బీసీ రిజర్వేషన్ల కోసం, ఈ దేశ బీసీ పౌరుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి పదవినే త్యాగం చేసిన అసమాన సాహసి బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్) అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని శాంతి స్థూపం వద్ద బీపీ మండల్ 107వ జయంతి కార్యక్రమాన్ని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం ఉద్యమాలు జరుగుతున్నాయని, బీపీ మండల్ బీసీ రిజర్వేషన్ ఉద్యమ పితామహుడు అని, ఆయన బాటలోనే నేడు అనేక బీసీ ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు. చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నా పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడం వల్ల బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే పరిగణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, రూ. 2 లక్షల కోట్ల నిధులతో జాతీయ స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు చెక్కుల రమేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శీను, సహాయ కార్యదర్శి కుమార్ రాజు, వెంకట్, నూతన గంటి నరసమ్మ, ఎల్లయ్య, చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్ధిపై ఎంపీడీవో తనిఖీ

వలిగొండ, ఆగస్టు 25( జనంసాక్షి) మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి మంగళవారం అర్రూర్, లోతుకుంట గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, పారిశుధ్యం, హరితహారం, హాస్టల్ వసతులను పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తున్న అర్హులను గుర్తించి గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.లోతుకుంట హాస్టల్‌ను తనిఖీ చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఈఈ పీఆర్, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామంలో 1,000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధి, గృహ నిర్మాణం, పారిశుధ్యం, హాస్టల్ వసతులు, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జి. రాములు, ఎంపీవో వై. ప్రేమలత, ఏపీవో పరుశు రాములు, ఏఈ హౌసింగ్ అశోక్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## మున్సిపాలిటీలో వనమహోత్సవం కార్యక్రమం

నేరేడుచర్ల ఆగస్టు 26( జనంసాక్షి): పచ్చదనం పెంపొందించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, భూగర్భజలాల పరిరక్షణకు మరియు పర్యావరణ సమతుల్యతకు తోడ్పడవచ్చుని వైస్ చైర్ పర్సన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ మేజిస్ట్రేట్, సూర్యాపేట ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్ పర్సన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, మొక్క నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం పచ్చని తెలంగాణను నిర్మిద్దాం" అనే సందేశంతో ప్రజలందరూ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ గుగులోతు రవీందర్ నాయక్, 5వ వార్డు కౌన్సిలర్ నన్నె పంగ శ్రీనివాస్, 7వ వార్డు కౌన్సిలర్ జ్యోతి వాస, 9వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షాహీన్,13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మొగలాభి,మేనేజర్ షేక్ యాకూబ్ పాషా, శ్వేత, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాను జయప్రదం చేయండి

హుజూర్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి): మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, నేడు ఉదయం హుజూర్ నగర్ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని అడ్డరోడ్డు లో "రైతు ధర్నా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ రైతుల త్రాగు, సాగు నీటి అవసరాల కోసం సాగర్ ఎడమ కాలువ నుండి నీరు విడుదల చేయాలి. నాణ్యమైన కరెంటు 24 గంటలు రైతులకు అందించాలని, రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున హుజూర్ నగర్ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, మహిళలు, ప్రజలు అందరూ పాల్గొని, మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

సూర్యాపేట (జనంసాక్షి):అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కేంద్రానికి చెందిన కొండూరు రవి పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం మంగళవారం సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రుల ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రతి ఆర్యవైశ్యుడు సహకరించాలని కోరారు.ప్రతిభ గల విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డుకావద్దని అన్నారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కొండూరు రవి మాట్లాడుతూ తన అనారోగ్య పరిస్థితులను తెలుసుకొని తన పిల్లల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి వెంకటేశ్వర్లు, తప్పీ గాంధీ,చల్లా సత్యనారాయణ,కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్,ఉప్పలంచు కృష్ణ,చల్లా సత్యనారాయణ, చిత్తలూరి శ్రీధర్ రావు, ఉప్పలంచు కృష్ణ, కొండా శ్రీనివాసరావు, కూన అర్జున్ గుప్తా, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానికులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

- 30-40 ఏళ్లుగా కులవృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకోవాలి
- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

హుజూర్‌నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి) : పట్టణంలో ఆర్ అండ్ బి శాఖ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానికంగా 30-40 సంవత్సరాలుగా ఉంటూ చిన్న చిన్న కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బాధితులతో కలిసి ఆర్ అండ్ బి డి ఈ రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో తరతరాలుగా కులవృత్తులు, చేతిపనులు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్న అనేక మంది ప్రస్తుతం జీవనోపాధి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్ అండ్ బి షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానిక వృత్తిదారులు, చిన్న వ్యాపారులకు ప్రాధాన్యత కల్పిస్తే వారి కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుందని అన్నారు. షాపుల కేటాయింపులో స్థానికులకు, ముఖ్యంగా తరతరాలుగా కుల వృత్తులపై ఆధారపడిన బాధితులకు తొలి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికుల సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, మేళ్లచెరువు లక్ష్మణ్, చుక్క హరీష్, సతి బల్వంత్ సింగ్, బాధితులు మంగమ్మ, నాగమణి, మేరీ, ఈశ్వరమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ ధర్నా విజయవంతం చేయండి

## జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి



**బోనకల్, ఆగస్టు 25 (జనంసాక్షి ):**
బోనకల్ మండల ఇరిగేషన్ సబ్ డివిజన్ లో టీఎన్జీవోస్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగుల సమస్యలపై సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఆగస్టు 27వ తారీకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఐ డి ఓ సి లో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయవలసిందిగా కోరారు .ఆగస్టు 27వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ముందు తలపెట్టిన ఖమ్మం జిల్లా ధర్నా కార్యక్రమాన్ని ఉత్సాహంతో విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది.ఉద్యోగుల భాగస్వామ్యం ఉద్యోగ, ఉపాధ్యాయ, ఔట్సోర్సింగ్ ధర్నా రోజున ఉద్యోగులందరూ అత్యధిక సంఖ్యలో హాజరయ్యేలా యూనియన్ సభ్యులు చొరవ తీసుకోవాలని అన్నారు. పి.ఆర్.సి, ఆరు డిఎ ల పెండింగ్ సమస్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడం జరిగినది . పెద్ద ఎత్తున ఉద్యోగులు ముఖ్యంగా మహిళ సోదరీమణులు , ఉద్యోగులు హాజరయ్యే 27వ తేదీ ఉదయం 10.30 గంటల వరకు వరకు ఐ డి ఓ సి ధర్నా చౌక వద్దకు చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.27 న జరిగే ధర్నా లో మీ ప్రాతినిధ్యం అత్యంత కీలకం ,హక్కుల సాధనకై సాగే ఈ పోరాటంలో మన యూనియన్ ఐక్యతను చాటుదాం అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి, బోనకల్ మండల బ్రాంచ్ నాయకులు మదర్, కృష్ణ, నవీన్ కుమార్ తిరుపతిరావు రవీందర్ , అధిక సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రామయ్యకు పవిత్రారోపణం

## ◆ ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి వేద పండితులు వేద విన్నపాలు సమర్పించగా, ఉత్సవమూర్తులకు అష్టోత్తర శత కలశాభిషేకాన్ని అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి పవిత్రాలను ప్రధాన ఆలయం నుంచి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్రాలను మూలవిరాట్టుకు ధరింపజేశారు. పవిత్రాలను ఆండాళ్ అమ్మవారు, ఆంజనేయస్వామి, భక్త రామదాసు, గోదాదేవి ఆలయాల్లోని ఉత్సవమూర్తులకు, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్య కల్యాణాలు, ప్రత్యేక పూజలు, వేద పారాయణం నిర్వహించనున్నారు. కాగా బుధ, గురువారాల్లో నిత్యహోమాలు నిర్వహించి వేద పారాయణం చేయనుండగా 28న పూర్ణాతి, పవిత్రాల ఉద్వాసన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు అమరవాది విజయరాఘవన్, వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ వాగొడ్డు తండాలో ఘనంగా వన మహోత్సవం

**టేకులపల్లి,ఆగస్టు 25(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ వాగొడ్డు తండా పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటి, వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యాయుడు బాణోతు లక్ష్మ, ప్రీ-ప్రైమరీ టీచర్లు రాణి, భానుప్రియ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బాణోతు లక్ష్మ మాట్లాడుతూ “పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు”అని,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మొక్కల ప్రాముఖ్యతను తెలుసుకొని వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నాటిన మొక్కలను సంరక్షిస్తూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు.వన మహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.“పచ్చని చెట్లు ? ప్రగతికి మెట్లు” అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# దివ్యాంగులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

## - సర్పంచ్ పూనెం కృష్ణ

**భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)**
దివ్యాంగులకు సేవ చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమని భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. మంగళవారం భద్రాచలం మండల స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాచలం మండలంలోని మా భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం, వాటికి పెద్దఎత్తున స్పందన రావడం ఆనందదాయకమన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు 14 అంశాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రమ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రమ, పీఈడీలు ఏ. అనిత, వై. దిలీప్, పి. సోమేశ్వరరావు, కే. కిషోర్, పి. నాగరాజు, మండల రిసోర్స్ పర్సన్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని పలు గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాలు

## పచ్చదనంతో కళకళలాడుతున్న బూర్గంపహాడ్ మండలం

**బూర్గంపహాడ్ ఆగస్టు 25 (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. సారపాక నుంచి ఇరవెండి వరకు వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.

– బూర్గంపహాడ్ మండల కేంద్రంలో..

బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఒక మొక్కను నాటడం అంటే భవిష్యత్తుపై నమ్మకం ఉంచడమేనని పేర్కొన్నారు.

– ఇరవెండిలోనూ ఘనంగా..

ఇరవెండి గ్రామపంచాయతీలో సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ, పల్లె దవాఖాన, క్రీడా ప్రాంగణం పరిసరాల్లో మొక్కలు నాటారు. ‘మొక్క నాటుదాం.. భవిష్యత్తు కాపాడుదాం’ అనే నినాదంతో గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆకుపచ్చ భద్రాద్రి సాధనకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

– సారపాకను పచ్చని వనంగా తీర్చిదిద్దాలి.

పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన సారపాకను పచ్చదనంతో నింపి ఆకుపచ్చని వనంలా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈవో నాగలక్ష్మి అన్నారు. ఎంపీడీవో జమలారెడ్డి, సర్పంచ్ కిశోర్‌నాయక్ ఆధ్వర్యంలో మసీదు రోడ్డు నుంచి కొత్తగా నిర్మించిన గోదావరి వంతెన వరకు రోడ్డుకు ఇరువైపులా వివిధ రకాల మొక్కలు నాటారు. భద్రాద్రి పుణ్యక్షేత్రానికి సారపాక మీదుగా నిత్యం వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తారని, సారపాక ప్రవేశ మార్గం పచ్చదనంతో కళకళలాడేలా మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నాగలక్ష్మి సూచించారు. వన మహోత్సవంలో ఇప్పటికే వేలాది మొక్కలు నాటినట్లు తెలిపారు.

– కృష్ణసాగర్‌లోనూ మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు.

కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ హెల్త్ సెంటర్‌లోనూ వన మహోత్సవం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, బూర్గంపహాడ్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బి.మోహన్‌రావు మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బోడ దివ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఉండేటి గోవర్ధన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం సురేష్, పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకట నాగిరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి.హనుమంతరావు, డ్వాక్రా గ్రూప్ వీవో టి.నాగమణి, హెల్త్ సెంటర్ నర్స్ సుభద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గుర్రం ప్రసాద్, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, ఈఓ సంపత్ శ్రీనివాస్, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఈఓ గుగులోత్ రవికుమార్, ఉప సర్పంచ్ కన్నెదారి రమేశ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









# ఈడీ కమిటీ హామీలను అమలు చేయాలి

## ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష..



భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)
ఈడీ కమిటీ అంగీకరించిన అంశాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ డబ్ల్యుఎఫ్ -సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్రెడ్ విన్నర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పే స్కేల్ ఏరియర్స్, పదవీ విరమణ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయరాదని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని రమేష్ స్పష్టం చేశారు. దీక్షలో కె. యాకయ్య, కె. ప్రతాప్, బి బాలకృష్ణ, టి.డి చారి, టి. ముత్తయ్య, జి. రామరాజు, ఎస్ .కె. వలి, సీహెచ్ . జీవన్, యు. సీహెచ్ బాబు, ఎస్ .కె. మలుంబీ, కె.ఎస్ కుమారి, ఎస్ లక్ష్మి, డి. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల దీక్షకు టీఎంయూ సంఘీభావం ఎస్ డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు టీఎంయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ డిపో నాయకులు ఆర్ఆర్కె ప్రసాద్, యుగంధర్ , డిపో అధ్యక్షులు కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఎస్ డబ్ల్యుఎఫ్ చేపడుతున్న పోరాటానికి టీఎంయూ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కె.కె. ప్రసాద్ , డి.ఎస్ . రావు, అంజయ్య, సీఐటీయూ నాయకులు నకిరేకంటి నాగరాజు, చంద్ర, లీల, వెంకటలక్ష్మి, శ్యామల, ఎస్ ఎఫ్ ఐ నాయకులు కొప్పుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచుదాం పచ్చదనం పొందుదాం

### మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**



**నూతనకల్ ఆగస్టు 25 (జనం సాక్షి)**
పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనం పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు, పర్యావరణాన్ని కాపాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంతో వన మహోత్సవం నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు, ఈ వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సొరక్షించి మహావృక్షంగా ఎదిగేలా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు,చెట్లు మానవ మనుగడకు జీవనాధారం అని అన్నారు చెట్లను మనం సంరక్షిస్తే అవి మనలను రక్షిస్తాయని ఎంపీడీవో సునీత అన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటు కార్యక్రమాన్ని పరిశీలించడానికి మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి పాల్గొని పరిశీలించారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి ఎంపీడీవో సునీత సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తో పాటు మండల వ్యాప్తంగా సర్పంచులు,ఉప సర్పంచ్ లు నాగం సరిత సుధీర్ రెడ్డి, ఏపీవో శ్రీరాములు పంచాయతీ కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆత్మగౌరాన్ని కాపాడి

- ◆రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి
- ◆గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- ◆జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించేవరకు నిరంతర పోరాటం
- ◆కామేపల్లి మండలంలో టి యు డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర
- ◆ మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**కామేపల్లి,ఆగస్టు 25 (జనంసాక్షి):**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు సాధించేవరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని టియూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖదీర్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.ఇండ్ల స్థలాల సాధన కోసం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర కామేపల్లికి మంగళవారం చేరుకుంది. కామేపల్లి మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తెల్లబోయిన రాము, కొర్ర గోపి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కామేపల్లి మండలంలో 30 సంవత్సరాల నుండి జర్నలిస్టులు సేవలందిస్తున్నారని. వివిధ పార్టీలు అధికారం లో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కామేపల్లి మండలం కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**వివిధ పార్టీల నాయకుల సంఘీభావం**
కామేపల్లి మండలంలో నిర్వహించిన జర్నలిస్టుల పాదయాత్ర కు టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, అజ్మీర రాజు,కామేపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కన్నమల రాంబాబు, నాయకులు జెల్లి రాములు,సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించారు.ఈ కామేపల్లి మండలంలో జర్నలిస్టులు ఇటు ప్రజలకు అటు అధికారులకు రాజకీయ పార్టీలకు అనుసంధానంగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రత్యేక సంక్షేమ పథకాల అభివృద్ధి పనులు కార్యక్రమాలపై సుదీర్ఘంగా ప్రతి గ్రామాలలో రాత్రిని బబులు తిరుగుతూ విషయాలు స్వీకరించి ఎప్పటికప్పుడు ప్రజల్లో చేరేందుకు కృషి చేసిన ఘనత జర్నలిస్టులకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఏ మారుమూల ప్రాంతంలో ఉన్న విషయాలు తెలుసుకుని చేరవేసేది జర్నలిస్టుల పాత్ర కీలకమని వారికి తక్షణమే ఇళ్ల స్థలాలు గృహ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి ఆదుకోవాలని వారి సేవలను కొని ఆడారు ఈ కార్యక్రమం లో వివిధ కుల సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలుపుతూ కృతజ్ఞతలు తెలుపుతూ స్వాగతం పలికారు.

# పోక్సో కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

### నిందితులకు రూ.1.85 లక్షల జరిమానా.. పోలీసు అధికారులు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు

**ఖమ్మం, ఆగష్టు 25 (జనంసాక్షి)**
చింతకాని పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి ఫాస్ట్‌ట్రాక్ (పోక్సో) కోర్టు గౌరవ న్యాయమూర్తి డా. పుల్లభట్ల పోగడ కృష్ణ అర్జున్ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. చింతకాని మండలంలో 2022 నవంబర్ 18న ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను ఎదురుగా నివాసం ఉంటున్న నిందితుడు మాయమాటలతో తన ఇంటికి తీసుకెళ్లి బెదిరించాడు. అనంతరం తన ఇద్దరు స్నేహితులతో కలిసి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బాలికను బెదిరించారు.బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతకాని పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 152/2023, ఎస్సీ నంబర్ 87/2023గా కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్లు 376, 324, 506 రెడ్‌విత్ 34తో పాటు పోక్సో చట్టం–2012లోని సెక్షన్ 5 రెడ్‌విత్ 6 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో పోలీసులు సాక్ష్యాధారాలను సేకరించి, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలను ఆధారంగా చేసుకుని దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసులోని సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులపై మోపిన నేరం రుజువైనట్లు నిర్ధారించింది.దీంతో o1 నుంచి o3 వరకు ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు విధించింది. అలాగే o1 పాలకుర్తి శ్రీవర్ధన్‌కు రూ.65 వేలు, o2 సిమ్మసార్తి నాగరాజు, o3 పాలకుర్తి వీరన్న ఏ అభిలకు ఒక్కొక్కరికి రూ.60 వేల చొప్పున జరిమానా విధించింది. మొత్తం రూ.1.85 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ కేసులో అప్పటి వైరా ఏసీపీ ఎం.ఏ. రహమాన్ దర్యాప్తు అధికారిగా వ్యవహరించగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించారు. చింతకాని ఎస్ఐ జి. నరేష్ దర్యాప్తులో సహకరించారు.కోర్టు డ్యూటీ ఆఫీసర్‌గా కె. శ్రీనివాసరావు, కోర్టు లైజన్ విధుల్లో ఎస్ఐ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు డి. నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, ఆర్. నాగేశ్వరరావు, హోంగార్డులు ఎం.డి. అయూబ్, యు. చిట్టిబాబు విధులు నిర్వహించారు.కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్, కోర్టు లైజన్ విధుల్లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# భద్రాచలం ఎక్సైజ్ శాఖలో కలకలం.. సీఐ సెలవుపై?

- ◆ ఖైదీ పరారీ ఘటనపై ఉన్నతాధికారుల విచారణ..
- ◆ పంచనామా, ఎఫ్ఐఆర్ మార్పులపై ఆరోపణలు..
- ◆ భద్రాచలానికి నూతన ఎక్సైజ్ సీఐ నియామకం?

**భద్రాచలం ఆగస్టు 25 (జనంసాక్షి)**
భద్రాచలం ఎక్సైజ్ శాఖలో చోటుచేసుకున్న ఓ ఖైదీ పరారీ ఘటన ఇప్పుడు ఉన్నతాధికారుల విచారణకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం సెలవుపై వెళ్లినట్లు సమాచారం. ఇదే సమయంలో భద్రాచలం ఎక్సైజ్ సీఐగా మరో అధికారిని ఉన్నతాధికారులు నియమించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల మొదటి వారంలో గంజాయి కేసులో పట్టుబడిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించే క్రమంలో ఒకరు ఎక్సైజ్ స్టేషన్ నుంచి పరారైన ఘటన కలకలం రేపింది. అయితే ఈ ఘటనకు సంబంధించిన పంచనామా రికార్డులో మార్పులు చేసి, ఒక్క నిందితుడినే పట్టుకున్నట్లు మరో పంచనామా రూపొందించినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. టాస్క్‌ఫోర్స్ పోలీసులు అందజేసిన అసలు పంచనామా రికార్డులో మార్పులు చేసినట్లు ఆరోపణలు రావడం ఈ వ్యవహారంలో మరింత చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఎక్సైజ్ స్టేషన్ నుంచి ఖైదీ పరారైనప్పుడు సంబంధిత అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ ఘటనలో ఖైదీ పరారీ విషయం బయటకు రాకుండా ఎఫ్ఐఆర్‌లోనూ మార్పులు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎక్సైజ్ శాఖలో విధి నిర్వహణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా ఎక్సైజ్ అధికారులు ఇప్పటికే అంతర్గత విచారణ నిర్వహించి, నివేదికను ఎక్సైజ్ కమిషనరేట్‌కు పంపినట్లు సమాచారం. నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు భద్రాచలం ఎక్సైజ్ సీఐగా కొత్త అధికారిని నియమించినట్లు జరుగుతున్న ప్రచారంపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.ఖైదీ పరారీ ఘటనలో అసలు ఏం జరిగింది? పంచనామా, ఎఫ్ఐఆర్‌లో మార్పులు జరిగాయా? ఉన్నతాధికారుల విచారణలో ఎలాంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి? అన్నది ఇప్పుడు ఎక్సైజ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



## నల్గొండ జిల్లా కారాగారంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ డా. దుద్దిళ్ల శ్రీనివాస్ తనిఖీ






**నల్లగొండ ప్రతినిధి,ఆగస్టు 25,(జనంసాక్షి):** నల్లగొండ జిల్లా కారాగారాన్ని హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దిళ్ల శ్రీనివాస్ సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా కారాగారంలో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు.డీఐజీకి కారాగారం పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు, జిల్లా ఉప కారాగారాల పర్యవేక్షణ అధికారి శోభన్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.తనిఖీలో భాగంగా ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు, జైలు పరిసరాల నిర్వహణను డీఐజీ పరిశీలించారు. అలాగే ఖైదీల సంక్షేమం, పునరావాసం కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఖైదీలలో పరివర్తన తీసుకురావడానికి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.కారాగారంలో భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఖైదీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు, సిబ్బందిని డీఐజీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జైలర్లు బాలకృష్ణ, అచ్చయ్యతో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### రామచంద్ర రావు దీక్షకు బిజెపి నాయకులు మద్దతుగా దీక్ష

కోదాడ,( జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించే దాకా పోరాటాలు నిర్వహిస్తామని కోదాడ బిజెపి నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు చేపట్టిన దీక్షకు కోదాడ బిజెపి నాయకులు మద్దతుగా దీక్ష కార్యక్రమాన్ని పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 15000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రభుత్వం గద్దె దిగేదాకా బిజెపి శ్రేణులు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలకు చెందిన వందలాదిమంది విద్యార్థులు దీక్షా శిబిరానికి చేరుకొని బిజెపి నాయకులకు సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కనగాల నారాయణ, బోలిశెట్టి కృష్ణయ్య మహేష్, పుల్లారావు, బసవయ్య, పురుషోత్తం,, ప్రవీణ్, గణేష్, కళావతి, సీత జనార్దన్,ఈశ్వరరావు, ఎమ్మెస్ కళాశాల సీఈవో ఎస్ఎస్ రావు కళాశాల విద్యార్థులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ట్రంప్ జన్మదిన వేడుకలు

చింతపల్లి, ఆగస్టు 25(జనంసాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి చెట్టిపల్లి ట్రంపు 6వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆశీర్వాదాలు అందుకున్నారు.జన్మదిన వేడుకలను కేవలం ఆర్భాటంగా కాకుండా, సమాజంలోని నిరుపేదలు, అనాథలు మరియు వృద్ధులతో ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కేక్ కట్ చేసి, వారికి పండ్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో చెట్టిపల్లి నాగరాజు, కళ్యాణ్ పాల్గొన్నారు..



## బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట ప్రజల ఆకాంక్ష

**సూర్యాపేట (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శంషాబాద్ నుండి వయా సూర్యాపేట, జాతీయ రహదారి 65 వెంట బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట ప్రజల ఆకాంక్ష అని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో 12వ రోజు మంగళవారం డివైఎఫ్ఐ సభ్యులు పాల్గొన్న దీక్షను వారు ప్రారంభించి మాట్లాడారు.ముందు ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మారిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, రమణాచారి,చలమల నరసింహ,జీడి బిక్షం, కొత్తపల్లి శివకుమార్, కర్నాటి కిషన్, వజ్జె వీరయ్య, నెమ్మాది వెంకటేశ్వర్లు, సకినాల కృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ, పేర్ల నాగయ్య, అనంతుల మధు, సట్టు నాగయ్య, బొమ్మగాని వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా దిగోజు నర్సింహా చారి



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి ఆగస్టు (25)**
కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గా దిగోజు నర్సింహా చారి ని నియమిస్తూ ప్రభుత్వ విప్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతు గత 40 సంవత్సరాలు గా పదవి వున్న లేకున్నా పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన నర్సింహా చారి ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి ,మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా చెట్లు నాటుడు కార్యక్రమం



చింతలపాలెం(జనంసాక్షి)
దొండపాడు గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామసర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్ చేతుల మీదుగా చెట్లు నాటడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించ వచన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు,ఏపీఎం శేషయ్య,వార్డ్ సభ్యులు జోజప్ప,శేఖర్, ఎయన్ఎం లు,అంగన్వాడీ టీచర్లు,ఆశా సిబ్బంది,గ్రామ పంచాయతి సిబ్బంది గోపి,వీరరాజు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజ లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## హాలియ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా జనం సాక్షి ఆగస్టు 25**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని హాలియా యమున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు . ప్రభుత్వానికి చెందిన వన మహోత్సవం కార్యక్రమంపై హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 11వ వార్డు అనుముల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో భారీగా మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరికి మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఒక బాధ్యతగా భావించాలని , హాలియాను హరిత హాలియా గా తీర్చిదిద్దేందుకు అందరి భాగస్వామ్యం అవసరమని సూచించారు.మునిసిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి కార్యక్రమంలో మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో విరివిగా నాటుకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపితే నగరాన్ని సుందరంగా మార్చగలమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు, 5వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, 6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజ్జహర్ మొయినుద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి. రషీద్, చెన్ను రాజేశ్వరి తదితర మండల ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది, ఐటీఐ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబీ నిర్వహించాలి సీఐ



**వలిగొండ, ఆగస్టు 25 (జనంసాక్షి)**
మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వలిగొండలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. రామన్నపేట సీఐ ఎం. రవి మాట్లాడుతూ పండుగను హిందూ, ముస్లిం సోదరులు పరస్పర గౌరవం, మతసామరస్యంతో ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో ఎస్ఐ ఏ. శ్రీకాంత్ రెడ్డి, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.